# లక్షల సరిగమలు

## సుస్మితా రమణమూర్తి



శ్రీధర్ ట్రెయిన్లో ప్రయాణం చేస్తున్నా ఆలోచనల విమానం ఎక్కి, విలెన్ ఇండియా పర్యటన చేస్తున్నాడు. ప్రక్కనే కూర్చున్న శ్రీపతి ఆ రోజు పేపరు చూస్తున్నాడు.

ఇద్దరూ మంచి మిత్రులు. వేర్వేరు ఆఫీసుల్లో ఉద్యోగాలు వెలగబెడుతున్నా అద్దెకొంప మాత్రం ఇద్దరిదీ ఒక్కటే. నిముషాలు ముందుకి జరిగి పోతున్నాయ్. శ్రీధర్ ఆలోచనలింకా ఓ కొలిక్కి రాలేదు. పేపరు మడిచేసి కిటికీలోంచి ప్రకృతి దృశ్యాలను చూడ్డంలో లీనమైపోయాడు శ్రీపతి.

"బ్రహ్మాండమైన అయిడియా వచ్చింది. అయిదు లక్షలతో ఏదైనా వ్యాపారం చేస్తేనో?..." ఆలోచనల విమానం దిగుతూ శ్రీపతిని అడిగాడు శ్రీధర్.

"నీ లక్షలన్నీ వ్యాపారంలో పెట్టి ఉద్యోగాలకి రాజీనామా చేశామే అనుకో! అదృష్టం బాగోలేకపోతే మనపని గోవిందా! చేతికో - చిప్ప - నెత్తికో గుడ్డ కూడా మిగలవేమో?..." శ్రీపతి.

"వడ్డీ వ్యాపారం చేస్తేనో?...?

"లక్షలన్నీ నెల్లోజుల్లో దివ్యంగా రెక్కలు కట్టుకుని ఎక్కడెక్కడికో ఎగిరిపోతాయ్. ఆ తర్వాత వడ్డీమాట దేవుడెరుగ్గాని అసలు కూడా గల్లంతయ్యే ప్రమాదముంది."

"మన బుచ్చిబాబు నవలలు పత్రికల చుట్టూ ప్రదక్షిణం చేస్తున్నాయ్ కదా'

అవును

ఈ రోజుల్లో ఆడవారి నవలలకి మంచి గిరాకీ వుంది కదా?

"ఉంటే!?..."

"మనవాడి నవలలు ఓ మాంచి ఆడపేరుతో అచ్చేసి అమ్ముకుంటే కనకవర్షం కురుస్తుంది కదా?"

"నీ ఆలోచన బాగానేవుంది. కానీ... అల్లైన్లో అంటే... పుస్తకాలు అచ్చేయించుకోడం - లైబ్రరీలకు - ముక్కు ముఖం తెలియని పుస్తకాల షాపు వాళ్లకు పుస్తకాల్ని అంటకట్టడంలాంటి "కళ" మనకి తెలియదుగన్క ఈ వ్యాపారం కూడా మనం చేయలేం!"

"అలా కొట్టిపారేస్తే ఎలారా? ప్రతి విషయం నిదానంగా - లోతుగా ఆలోచించగలిగే నీవుకూడా ఇలా వెంట వెంటనే కుండ బద్దలు కొట్టేస్తున్నావేం?"

శ్రీదర్ ప్రతిపాదనలన్నీ శ్రీపతి కొట్టిపారేసినందుకు చికాగ్గా అసహనంగా వున్నాడు – శ్రీదర్

గురువుగారూ! మీవాడన్న మాటల్లో నిజం లేకపోలేదండి! దేనికైనా అనుభవం కావాలండి! కేవలం డబ్బుంటే సరిపోదు ముందూ వెనకా ఆలోచించకుండా ఏదైనా వ్యవహారంలోకి దిగితే చేతులు కాల్చుకోడమే అవుతుంది

అంతవరకూ వాళ్ల మాటలు మొదటినుంచి విన్న ఓ నడివయస్సాయన నోరు విప్పాడు

ప్రతివాడూ సలహాలిచ్చేవాడే

శ్రీదర్ విసుక్కున్నాడు – అతనివేపు గొణుక్కుంటూ

మీ లక్షలకి లక్షణమైన మార్గం నన్ను చెప్పమంటారా?

ఓ ప్రయాణీకుడు శ్రీదర్ శ్రీపతివేపు చూస్తూ అలా అడిగేసరికి

చెప్పండి అన్నట్టు అతనివేపు చూశారిద్దరూ

మీ లక్షల్ని బేంకులో ఫిక్సుడు డిపాజిట్ చేస్తే కొన్నివేల రూపాయలు వడ్డీ రూపంగా వస్తాయి కదా? మీ లక్షలకి రక్షణతో బాటు శ్రమపడకుండా వేలకివేలూ సంపాదించొచ్చు

మీ ఆలోచన బాగానేవుంది కాని రోజు రోజుకీ రూపాయి విలువ పడిపోతోంది కదా? అలాంటప్పుడు డబ్బుని డబ్బుగా వుంచేకంటే ఏదో ఒకటి చేయడమే మంచిది శ్రీపతి

అవునండోయ్! ఈ విషయం నా బుర్రకి తోచనేలేదు కరెక్ట్! ఎప్పుడూ డబ్బు డబ్బుగానే వుండిపోకూడదు అతని సమర్ధింపు

బ్రహ్మాండమైన అయిడియా! ఈ అయిడియాకి తిరుగులేదు మంచి బిల్డింగ్ కట్టి ప్రయివేట్ స్కూలు నడుపుదాం మన విశాఖలో ఈ ఫీజు – ఆ ఫీజు – డొనేషన్ వగైరాలంటూ దండిగా డబ్బు వసూలు చేద్దాం విద్యావిదానంలాంటి లాబసాటి వ్యాపారం మరొకటి లేదు కదా? శ్రీదర్

న అయిడియా బాగుంది కాదనను ఐతే

## 'లక్షల సరిగమలు'

కాలమాన పరిస్థితుల్ని దృష్టిలో పెట్టుకుని ఆలోచించిన మీదటే ఇలాంటి పని చేయడం మంచిదని నా అబిప్రాయం! శ్రీపతి

డొంకతిరుగుడు మాని నీ అభిప్రాయం సూటిగా చెప్పొచ్చుగా? శ్రీదర్ విసుక్కున్నాడు

విద్యాదానం బిజినెస్‌కి రోజులు చెల్లిపోయాయ్ ఇప్పటి ప్రభుత్వం డొనేషన్లకి రద్దు చేసింది కదా? శ్రీపతి

ప్రతిదానికి పుల్లవిరుపుగా మాట్లాడ్డం తప్పించి – నీది – అంటూ ఓ సలహా పారేసి వుద్ధరించకూడదూ? శ్రీదర్

ఇంకా నా బుర్రలో ఏ ఆలోచనా స్థిరంగా వుండలేదుగన్క నీ ఆలోచనల్ని ఓ వేపు ఖండిస్తూన్నా – మరోవేపు తీవ్రంగా ఆలోచిస్తూనే వున్నాను శ్రీపతి

గురువుగారూ! స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీ పెట్టకూడదూ? పదిమంది నిరుద్యోగుల్ని ఆదుకోవచ్చుకదా? పాతికేళ్ల కుర్రాడు తనసలహా శ్రీదర్ మీదకు వదిలాడు

శ్రీపతి ఆలోచనల్లో పడ్డాడు

శ్రీదర్ శ్రీపతి ముఖంలోకి చూడసాగాడు

గురువుగారూ! నా సలహా మీరు పాటిస్తే నాకో చిన్న ఉద్యోగం ఇవ్వాలి సుమండీ! బి ఏ పాసై మూడేళ్లవుతోంది మీరేం చేయమన్నా చేస్తాను ఇంటర్వ్యూల పేరుతో దేశసంచారం చేసే ఆర్థిక స్థోమత ఓపిక నాకు లేవు ఆ కుర్రాడి విన్నపం

సలహా వెనుకగల స్వార్థాన్ని గ్రహించిన శ్రీపతి మందహాసం చేశాడు

స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీ – మంచిదేగాని ఈ వ్యవహారంకి కూడా ఎంతో అనుబవం కావాలి అంటూ ఆ సలహాని కొట్టిపారేశాడు శ్రీపతి

సామ్మొకడిది – సోకొకడిది – అన్నట్టు డబ్బు ఆ గురుడిది – పెత్తనం ఈ గురుడిదిలా వుంది!'

కుర్రాడికి పెళ్లికానట్టుంది తన ఊహ నిజమైతే ఈ కుర్రాడు నెంబర్ వన్ పెళ్లికొడుకు! మాటతీరు వర్చస్సు చూస్తుంటే బ్రాహ్మలబ్బాయిలానే వున్నాడు మాట కలిపిచూద్దాం వివరాలు బయటపడొచ్చు ప్రక్కబెంచిమీద కూర్చున్న శాస్త్రిగారు వీళ్ల కబుర్లు ఆసక్తిగా వింటూ – అలా స్వగతంలో కొట్టుమిట్టులాడి చివరకు ఓ నిర్ణయానికి వచ్చి – బాబూ! నన్ను విశ్వనాధశాస్త్రి – అని పెద్దవాళ్లు – బాగా పరిచితులు విశ్వం అని పిలుస్తుంటారు నా అవతారం చూస్తున్న మీకు నేను బ్రాహ్మణ్ణని వేరే చెప్పనవసరం లేదనుకుంటాను? నాకు నలుగురాడ పిల్లలు ముగ్గురికి పెళ్లిళ్లయిపోయాయ్ నాలుగోదానికి సంబంధాలు చూస్తున్నాను ఆడపిల్ల పెళ్లి చేయడం ఎంత కష్టమో మీకు తెలియంది కాదుగా? అసలే పెన్షన్ రాళ్లతో దొర్లుతున్న రోజులు నావి అంటూ తన సోది ప్రారంబించారు శాస్త్రిగారు

శ్రీపతికి శాస్త్రిగారి ఆంతర్యం అంతుపట్టటంలేదు

అయ్యా, శాస్త్రిగారూ! నా పేరు శ్రీదర్! బ్రాహ్మణ్ణి! కుర్రాణ్ణి! పైగా మీలా సంసారబంధం లేనివాణ్ణి! నాపై ఆదారపడినవాళ్లు దర్జాగా బ్రతికేయడానికి నా లక్షలున్నాయ్! అంటూ శ్రీధర్ తనను [illegible]ను పరిచయం చేసుకున్నాడు


గురువుగారూ! నాది విశాఖపట్నమే! మనం ఒకరికొకరం తెలీకపోయినా ఒకే ఊరివాళ్లం కాబట్టి కాస్త చొరవ తీసుకుంటున్నాను మీరు కొనబోయే ఇంటిలో ఓ పోర్షన్ నాకు అద్దెకు ఇప్పించండి ఇప్పుడున్న ఇంటి యజమానితో గొడవ భరించలేకపోతున్నాను ఒక గదికి రెండొందలిస్తున్నా అద్దె పెంచాలని వాడొకటే గోల చేస్తున్నాడు. ఒకరు అర్థించారు

శ్రీపతి – ఆ గురుడన్నట్టు ఇల్లుకొంటే అద్దెలొస్తాయ్ అనేసరికి మీరిలానూ ఇల్లు కొనాలన్న నిర్ణయానికి వచ్చేరుగన్క మీకో సులభమార్గం చెబుతాను వినండి ఇల్లు అమ్మేవారికి – కొనుక్కునే వారికి మద్యవర్తులుంటారు అలాంటి వారికి ఇల్లు తాలూకు మంచి చెడ్డలు – పూర్వాపరాలు – వాస్తుధర్మంలాంటివి బాగా తెలుస్తాయ్! శాస్త్రిగారు సూచించారు

అంటే! ఓ మంచి బ్రోకర్ని ఆశ్రయించమంటారు? శ్రీపతి ప్రశ్న శ్రీధర్ కూడా అదే అబిప్రాయాన్ని వెలిబుచ్చాడు

మరో ముఖ్య విషయం చెబుతాను వినండి కొందరు లైసెన్స్‌డ్ బ్రోకర్స్ వుంటారు అలాంటి వారికి ప్రత్యేకంగా ఓ ఆఫీసు – ఫోను – బోర్డులాంటి హంగులన్నీ వుంటాయ్ నాలాంటి వాళ్లు వ్యవహారాల్ని చాకచక్యంగా చక్కబెట్టడానికి మాత్రమే విలువనిస్తారు అలాంటివాళ్లు ఇల్లు అమ్మేవారి దగ్గర – కొనుక్కునేవారి దగ్గర బాగా కమిషన్ గుంజుతారు నాలాంటివారు మాత్రం సంతోషంగా ఎవరేమిచ్చినా పుచ్చుకుంటారు

అంటే మీరు బోర్డులేని బ్రోకరన్నమాట?



# 'లక్షల సరిగమలు'

అనుమానంగా అడిగాడు శ్రీపతి

అవునన్నట్లు తలూపారు శాస్త్రిగారు

వెదకబోయే తీగ కాలికే తగిలినట్లు సమయానికి మీరు ఎదురుపడ్డారు మాకు ఓ మంచి రోజున మిమ్మల్ని కలుస్తాం శ్రీపతి చెప్పాడు

మీరు వీలు చూసుకుని నన్ని అడ్రస్సులో కలియండి నే చేయగల సహాయం మీకు తప్పకుండా చేస్తాను అంటూ శ్రీదర్‌కి తన అడ్రస్సు కాగితం అందించారు శాస్త్రిగారు

రేపు ఆదివారం కదండి? రేపు మిమ్మల్ని తప్పకుండా కలుస్తాం! మరో పార్టీకోసం మీరు ఎదురు చూడకుండా వేమొచ్చేదాకా దయచేసి మీరు ఇంట్లో వుంటారు కదూ? శ్రీదర్ అర్థింపుగా అడిగాడు

మీరు మరి ఇంతలా అడగాలటండి? మరో పార్టీ ఏధైనావస్తే మా వాళ్ళని పంపిస్తాను అంటూ శాస్త్రిగారు అడ్రస్సు అడిగి రాసుకున్నారు

* * *

రండి రండి! మీ గురించే గంటసేపట్నుంచి ఎదురు చూస్తున్నాను ఇల్లు సులువుగా గుర్తు పట్టేరా? అంటూ శాస్త్రిగారు శ్రీపతికి శ్రీదర్‌కి కుర్చీలు చూపించారు

ఇక్కడికి పదడుగుల దూరంలో ఓ నాలు గిళ్ళున్నాయి మీరు చూస్తే మీ అభిరుచేమిటో నాకు తెలుస్తుంది వాటిలో ఏధైనా మీకు నచ్చితే సరేసరి! లేకుంటే మరోచోట చూపిస్తాను మీకు అనకూలమైనఇల్లు కుదిర్చే బాధ్యత నాది అంటూ శాస్త్రిగారు ఇళ్ళ పంచాగం విప్పారు!

* * *

చూడండి! ఈ ఇల్లు బయటకు చూడానికి అంతబాగా లేకపోయినా లోపల మాత్రం బ్రహ్మాండంగావుంటుంది ఇదివరకు ఈ ఇంట్లో వుండేవారికి రెండునెలల క్రితమే భాగ్యలక్ష్మి బంపర్ వచ్చింది డాబా గార్డెన్సులో ఓ ఇల్లు కొనుక్కుని వెళ్లిపోయారు ఈ ఇల్లు అమ్మే బాధ్యత నమ్మకం కొలది నామీదుంచారు ఎవరి అదృష్టం ఎలా వుందో? ఈ ఇంట్లో అడుగుపెట్టిన వేళావిశేషం బాగుంటే ఆ తల్లి మాలక్షి మిమ్మల్ని వరించినా వరించొచ్చు అంటూ ఇంటి తలుపులు తెరిచారు శాస్త్రిగారు

అంతోటి అదృష్టం కూడానా? స్వగతంలా అనుకుంటూ శ్రీపతి ఇంట్లో ప్రవేశించాడు

శ్రీధర్ శ్రీపతిని అనుసరించాడు

క్రింద రెండు గదులు – మీదనో రెండుగదులు – దొడ్డి – బాత్రూం – కుళాయి అన్నీ వున్నాయి మీ రెక్కడికి బయటకు వెళ్ళ నవసరం లేదు వాటర్ ప్రాబ్లెమ్ కూడా లేదు

శాస్త్రిగారు పురాణ పఠనం చేస్తుంటే ఇద్దరూ తమ ఎక్సరే కళ్లతో ఇంటిని శల్య పరీక్ష చేయసాగారు ఓ మూల కాస్త గోకి చూసి –

శాస్త్రిగారూ! మట్టిగోడల్లా వున్నాయండి!? ఆశ్చర్యంతో నోరు తెరిచాడు శ్రీదర్

చూడు బాబూ! ఈ చుట్టు ప్రక్కలున్న ఇళ్ళన్నీ అరవయ్యేళ్లనాటివి ఆ రోజుల్లోని మట్టికుండే సత్తువ సిమ్మెంటుకి ఎక్కడుంది చెప్పండి?! శాస్త్రిగారు చెప్పారు

ఎంతకొ వుండండి? శ్రీదర్ అడిగాడు

ఒకటిన్నర చెబుతున్నారు ఒకటి పాతికదాకా చాలామంది అడిగి వెళ్లిపోయారు మీకు నచ్చితే చెప్పండి ముప్పయ్‌కి సెటిల్ చేయించేస్తాను

నాలుగ్గదులేం సరిపోతాయి? మరో నాలుగైనా వుండకపోతే ఎలా?! ఓ పదిగదులుండె ఇల్లేధైనా చూడండి ఇంటిచుట్టూ తోట పెంచుకోడానికి స్థలం – చుట్టూ ప్రహరి గోడ వుంటే మరి మంచిది రెండు దాటినా ఫర్వేదు రేటు విషయంలో పెద్ద పట్టింపులేదు కావాల్సింది మంచిల్లు! శ్రీధర్

శ్రీదర్ అభిప్రాయం విన్న శాస్త్రిగారు – మీ అభిప్రాయంతో బాటు – మీ రెంతలో వున్నారో కూడా తెల్సింది కాబట్టి – అలాంటి ఇళ్ళు చూపిస్తాను ఓ మూడ్రోజుల్తర్వాత రెప్పించండి ఈలోగా బేరాలు చేసి వుంచుతాను చెప్పారు

మూడ్రోజుల్తర్వాతా? సోమ– మంగ – బుధ ఆం! లక్ష్మివారం మా కెలాగూ సెలవు ఆ రోజు ఉదయం తప్పకుండా వస్తాం వారి మాటలకు సరేనన్నారు శాస్త్రిగారు

శ్రీధర్ శ్రీపతి అక్కడ్నుంచి సెలవు తీసుకున్నారు

★ ★ ★ ★

ఏమండోయ్! శ్రీధర్‌గారూ! మిమ్మల్నే ఏమిటి మద్య తమ దర్శన భాగ్యమే కరువైపోయింది ఊర్లో లేరా?

అదేం లేదండి శాస్త్రిగారూ! తీరికలేక కలియ లేదు

మీ అభిరుచుల మేరకు సుమారో పదిళ్ళు చూశారు కదండి? ఓ నాల్రోజుల్లో మీ అభిప్రాయం చెబ్తానని వెళ్ళిపోయి ఇరవై రోజులైనా మీరు కన్పించకపోతే ఇలా అడగాల్సి వచ్చింది మరోలా అనుకోకండి అంటూ తన మనస్సులోని విషయం బయట పెట్టారు శాస్త్రిగారు

విషయం నాకు గుర్తులేక కాదు ఆ ప్రయత్నం మీదే వున్నాను రేపటికి తేలిపోతుంది అంటూ శ్రీదర్ వెళ్ళిపోయాడు సీరియస్‌గా

మరొకరి ద్వారా వ్యవహారం చక్క బెట్టేసుకున్నాడేమో? శ్రీపతి బాబుని కలిస్తే విషయం తెలుస్తుంది – శాస్త్రిగారి అంతరంగంలోని అనుమానం

★ ★ ★ ★


శ్రీపతిగారూ!


ఎవరూ? అంటూ తలుపు తీసిన శ్రీపతి నవ్వు ముఖంతో నిల్చున్న శాస్త్రిగార్ని చూసి కొన్ని క్షణాలు విస్తుపోయాడు

సరాసరి ఇంటికే రావాల్సినంత అవసర మేంవుంది!? ఇళ్ళవేట తర్వాత కలియలేదని ఇలా వేంచేశారా!?

శ్రీపతి ఓవేపు ఆశ్చర్యంతో తల మునకలవుతూ శాస్త్రిగార్ని ఆహ్వానించాడు

శాస్త్రిగారు కుర్చీలో కూర్చుంటూ శ్రీధర్ గురించి



అడగారు

పది నిముషాల క్రితమే బయటకు వెళ్ళాడండి! వాడి గురించి వచ్చారా? శ్రీపతి

వారి గురించి మీతో మాట్లాడ్డానికి వచ్చా బాబూ! శ్రీపతీ మరింత ఆశ్చర్య పోయాడు

మీ రిద్దరూ మళ్ళీ నా ముఖం చూశ్శారని – మీవాడు నా ద్వారా ఇల్లు కొంటే కొన్ని వందల రూపాయల్లు నీ కొస్తాయనిగాని కాదు నా ఆలోచన ఓ ముఖ్యమైన పనిమీద వచ్చానిక్కడికి

శాస్త్రిగారి అంతరంగాన్ని చదవడానికి విశ్వ ప్రయత్నం చేస్తున్నాడు శ్రీపతి

ఆ రోజు రైలులో కల్సినప్పుడే మీవాడి మీద నాకు సదభిప్రాయం ఏర్పడింది కులం ఒక్కటే కాబట్టి పర్లేదు ఈ పోటో మా అమ్మాయిది ఇంటర్ పాసైంది ఉద్యోగం కూడా చేస్తోంది–

ముగ్గురమ్మాయిలకు దివ్యంగా పెళ్ళిళ్ళు చేసిన నేను – ఈ రోజు ఆఖరుదాని జీతంరాళ్ళ మీద బ్రతికేస్తున్నానంటే – మీరు నా పరిస్థితేమిటో అర్థం చేసుకోగలరు

శాస్త్రిగారలా చెప్పుకు పోతున్నారు

శ్రీపతికి అంతా అయోమయంగా వుంది

శ్రీదర్ మీ మాట కాదనడని నాకు నమ్మకం అయిదువేలు కట్నం ఇవ్వగలను ఈ విషయాన్ని మీ వాడి చెవిలో వేసి ఒప్పించే బాధ్యత మీది ఈ విషయంలో మీరు తప్పకుండా సహాయం చేయాలి అంటూ శాస్త్రిగారు శ్రీపతి చేతుల్ని ప్రాదేయ పూర్వకంగా పట్టుకున్నారు

విషయం అర్థమైనా కూడా శ్రీపతి శాస్త్రిగారి ముఖంలోకి అయోమయంగా చూస్తుండి పోయాడు

శ్రీదర్ గురించి వీరికెలా చెప్పడం?

వీరి ఆలోచనలు ఇంత లోతుగా వున్నప్పుడు అసలు విషయం చెప్పకుండా ఎలా వుండడం?

విషయాన్ని ఎలా ప్రారంభించడం?

వీరి తాపత్రయం రేపో మాపో పెళ్ళి చేసేసేలా వుందే!?

శ్రీదర్ ఎన్నేళ్ళనుంచో రేపటి వెలుగు కోసం ఎదురు తెన్నులు చూస్తున్నాడని తెలియ జేయడమెలా?

డిగ్రీ పాసైయుండి కూడా మూడొందలకు చిరుద్యోగం చేస్తున్నాడని– తన స్వంతూరిలో తనపై ఆదారపడిన తలిదండ్రులు – తమ్ముళ్ళు – చెల్లాయిలు వున్నారని – వారి కనీసపు టవసరాన్ని తీర్చడం కోసం ఎంతో హైరాన పడుతున్నాడని వీరి కెలా చెప్పడం??

ఇంటద్దె కూడా కట్టుకోలేక తనింట్లో ఓ మూల పడుకుని ఎలాగోలా సర్దుకు పోతున్నాడని–

ఆల్గ్లిట్టర్స్ ఈజ్ నాట్ ద గోల్డ్ అని వీరికెలా తెలియ జేయడం?–

శ్రీధర్ కేవలం ఊహల పల్లకిలో విహరిస్తున్నాడని– కలల ప్రపంచంలో బ్రతుకుతున్నాడని–

చిరుద్యోగం కూడా తుమ్మితే ఊడే ముక్కులాంటిదని– ఎన్నో బాదలు– బాధ్యతలున్నా శ్రీధర్ కృంగి పోకుండా మంచి ఉద్యోగం కోసం విశ్వ ప్రయత్నం చేస్తున్నాడని– ఎంతో మందిలా ఆకాశం మీద నుంచి ఒక్క రూపాయికే వర్షించే లక్షలకోసం ఆ అదృష్ట దేవత కృప కోసం పడిగాపులు కాస్తున్నాడని – వీరికి ముందే తెల్సి వుంటే వీరిలా ప్రత్యేకించి వచ్చేవారా?–

శ్రీధర్ మనస్తత్వం పరిస్థితి పూర్తిగా తెల్సుండి కూడా వాడి ప్రతి మాటకు అడ్డు తగిలినట్లు పైకి కన్పిస్తున్నా వాడి ప్రతిమాటకి తందానతాన అనడం తప్పటం లేదు అందువల్లే శాస్త్రిగారి కిలాంటి పరిస్థితి ఏర్పడింది

శ్రీపతి ఆలోచనలకి శాస్త్రిగారు అడ్డుగోడగా నిల్చి అన్నారు

ఏం బాబూ! లక్షాధికార్లైన కుర్రాడిని కేవలం అయిదు వేలకే తన్నుకు పోదామన్నది ఈ ముసలాడి అత్యాశని ఆలోచిస్తున్నావా? శ్రీపతి శ్రీదర్ విషయం నిదానంగా బయటపెట్టి –

శాస్త్రిగారూ! వాడి లక్షల సరిగమలకు దయచేసి మన్నించండి అనే సరికి

శాస్త్రిగారు నోట మాట రాక నిలువు గుడ్లతో శ్రీపతి వేపు చూస్తుండి పోయాడు

# ఇ·వేమన·పద్యాలు




వెఱవ వలె పాపములకును
వెఱవ వలెన్ ఋణములకును విశ్వములో నన్
మఱువ వలె పరుల నేరము
మఱువంగా వలదు మేలు మహిలో వేమా